# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 29 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 80

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం

# తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్



రండి ..సమస్యలు చెప్పండని నేతల పిలుపు

క్యూ కట్టిన హైడ్రా బాధితులు..

సమస్యలు వింటున్న నేతలు

తెలంగాణ భవన్‌కు హైడ్రా బాధితులు.. కూల్చివేతల నేపథ్యంలో కన్నీటి పర్యంతం హైడ్రా కూల్చివేతలతో మనోవేదనకు గురవుతున్నామని చెబుతూ పలువురు బాధితులు తెలంగాణ భవన్‌కు వచ్చారు.

**హైదరాబాద్:** అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు చెప్పుకోవాలని వచ్చిన ప్రజలను పట్టించుకోని బిఆర్ఎస్ ఇప్పుడు జనతా గ్యారేజ్ ప్రారంభించింది. సిఎంను కలవాల్సిన అవసరమేముందన్న పెద్దమనిషి ఇప్పుడు మేము ప్రజల సమస్యలు వింటామని ప్రకటించారు. వివిధ సమస్యలు చెప్పుకోవడానికి రండి అంటూ..తెలంగాణ భవన్ తలుపులు తెరిచారు. హైడ్రా చర్యలతో తల్లడిల్లుతున్న ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫీస్‌కు క్యూ కడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది. ప్రజా సమస్యలు వినేందుకు మాజీ మంత్రులు, బీఆర్ఎస్‌లో కీలక నేతలంతా ఆఫీస్‌లోనే తిష్ట వేశారు. బాధితులు చెబుతున్న సమస్యలను వింటున్నారు. వాటిని నోట్ చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఇలాంటి ప్రయత్నం చేసివుంటే ప్రజలు బాగు పడేవారు. వారు ఆశీర్వదించే వారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు జనం గుర్తుకు వచ్చారు. అధికారంలో ఉండగా అక్రమ కట్టడాలపై కెసిఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమాలను తొలగించా ల్సిందేనని అన్నారు. మీడియా సహకరించాలన్నారు. అధికారం పోవడంతో ఇప్పుడు వారి స్టాండ్ రివర్స్ అయ్యింది. హైడ్రా కూల్చివేతలపై కెటిఆర్ మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇళ్లను కూల్చేస్తున్న ప్రభుత్వం పెద్దలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలా హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వివిధ మార్గాల్లో వారంతా బీఆర్ఎస్‌కు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. న్యాయ సహాయం కూడా చేస్తామని అన్నారు. సోషల్ మీడియా, ఫోన్, మెయిలస్‌తోపాటు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పక్కా అనుమతులతోనే కట్టించుకున్న భవనాలను ఎలా కూలుస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ భవన్ గేట్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వాళ్లు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని పిలుపునిచ్చారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల పిలుపుతో హైడ్రా బాధితులంతా తెలంగాణ భవన్‌కు క్యూ కట్టారు. ఈ ఉదయం ఏడు గంటల నుంచే ప్రజలంతా అక్కడకు చేరుకున్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావు సహా ఇతర ముఖ్య నేతలంతా బాధితులతో మాట్లాడుతున్నారు. వారికి అండగా ఉంటామని చెబుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ రావడం లేదని బాధితులకు నేతలు

మిగతా 2లో

# మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి ఘరానా మోసం

## మూడింతలు అంచనాల పెంపు వెనక కుట్రలు: కెటిఆర్



హైదరాబాద్: మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఘరానా మోసానికి దిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు( ఆరోపించారు. మూసీ సుందరీకరణకు అంచనాలు అమాంతంగా ఎందుకు పెంచారని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రూ.50 వేల కోట్ల అంచనాలను రూ.1.50 లక్షల కోట్లకు ఎందుకు పెంచారన్నారు. మూసీ ద్వారా ఎంత మందికి తాగునీరు, సాగునీరు ఇస్తారని ప్రశ్నించారు. ' మొన్న.. 50 వేల కోట్లు అయితదన్నరు. నిన్న.. 70 వేల కోట్లు వెచ్చిస్తామన్నరు. నేడు.. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నరు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్. మరి.. సుందరీకరణకే.. రూ.లక్షా యాభై వేల కోట్లా..! పదిహేను పక్కన ఇన్ని సున్నాలా..!! ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు..! నిల్వ ఉంచే టీఎంసీలెన్ని..! సాగులోకి వచ్చే ఎకరాలెన్ని..!! పెరిగే పంటల దిగుబడి ఎంత..!! తీర్చే పారిశ్రామిక అవసరాలెంత..!!! కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని..!!! పుట్టిన గడ్డపై.. మమకారం లేని.. ముఖ్యమంత్రి గారికి.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ ?? చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం..?? లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ఎ÷-లాన్ ఏంటి ?? మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించం. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరిట..బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోంది.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు

నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం

నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము



ఏఐ సాయంతో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.

2లో

# హైడ్రా అంటే భద్రత..భరోసా

హైడ్రాను బూచిగా చూపి తప్పడు ప్రచారం

ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే

హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు

కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



2లో



# మహిళలే యజమానులు

## వారి పేరిటే ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ

## అక్టోబరు 3 నుంచి పైలట్ ప్రాజెక్టుగా క్షేత్రస్థాయి పరిశీలన

"ప్రభుత్వం జారీ చేయనున్న కుటుంబ డిజిటల్ కార్డు(ఎఫ్‌డీసీ)లో మహిళనే ఇంటి యజమానురాలిగా గుర్తించాలి. కుటుంబ సభ్యుల పేర్లు కార్డు వెనక వైపు ఉండాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్: "ప్రభుత్వం జారీ చేయనున్న కుటుంబ డిజిటల్ కార్డు(ఎఫ్‌డీసీ)లో మహిళనే ఇంటి యజమానురాలిగా గుర్తించాలి. కుటుంబ సభ్యుల పేర్లు కార్డు వెనక వైపు ఉండాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రయోగాత్మకంగా వచ్చే నెల 3 నుంచి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో రెండేసి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తామని, ప్రజల నుంచి బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డుల వంటి సమాచారం తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎఫ్‌డీసీలపై ఈనెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్రల్లో అధికారులు అధ్యయనం చేసి, ముఖ్యమంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్డుల జారీకి ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో ప్రయోజనాలు, లోపాలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఆదివారానికల్లా మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక ఇవ్వాలి...

"ఇతర రాష్ట్రాల్లోని మేలైన అంశాలను స్వీకరించాలి. ప్రస్తుతమున్న రేషన్, ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లో డేటా ఆధారంగా కుటుంబాన్ని నిర్ధారించాలి. డిజిటల్ కార్డుల కోసం సేకరించాల్సిన, వాటిలో పొందుపర్చాల్సిన, అప్‌డేట్ చేయాల్సిన సమాచారాన్ని నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రానికి మంత్రివర్గ ఉపసంఘానికి అందజేయాలి. ఉపసంఘం సూచనల మేరకు జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాల సమగ్ర జాబితా రూపొందించాలి. అనంతరం 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలి. ఒకవేళ పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే... రెండు గ్రామాలు, పట్టణ/నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు, డివిజన్లను ఎంపిక చేయాలి.



# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2లో



2లో

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

హైదరాబాద్:ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మ అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్మ అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్‌ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మ, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు . భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన



సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్మ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బిఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి.

ఆనంద ఉత్సాహలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్

శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

**హైదరాబాద్:** మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం




జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు.హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు.హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల

కూల్చివేతలతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తమ ఇళ్లను సైతం కూల్చివేస్తారనే భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువుకు చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. తమ ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని భయంతో సదరు మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గతవారం నల్ల చెరువులో నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. స్థానికంగా 20 ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. దీంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇక ఈ ఘటనపై హైడ్రా చీఫ్ ఎవి రంగనాథ్ స్పందించారు. బుచ్చమ్మ మరణానికి హైడ్రాకు ఎలాంటి

సంబంధం లేదని ఆయన స్పష్టం ఇచ్చారు. ర ాష్ట్రంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించి

కూల్చి వేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. దీంతో నగరంతోపాటు నగర శివారు ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. దీంతో వేలాది ఇళ్లను కూల్చివేశారు. ఆ సమయంలో హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినా వీటిని ఏ మాత్రం లక్ష్య పెట్టకుండా హైడ్రా తన పని తాను చేసుకు పోతుంది. దీంతో బాధితులంతా బీఆర్ఎస్ భవన్‌కు క్యూ కడుతున్నారు. అందులోభాగంగా ఈ రోజు కేటీఆర్, హరీశ్‌రావులను కలిసేందుకు వారంతా బీఆర్ఎస్ భవన్‌కు చేరుకున్నారు.

# తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం

**అమరావతి:**ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు లడ్డూపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ద్వారా లడ్డూ కల్తీ జరిగిందని బలంగా ప్రచారం జరిపించారని అన్నారు. ఆ రోజే వైవీ సుబ్బారెడ్డి కోర్టును కూడా ఆశ్రయించారన్నారు. చంద్రబాబు చేసిన అపచార వ్యాఖ్యలు మామూలుగా ప్రజల్లోంచి వెళ్లవన్నారు. ఆ పాపం చంద్రబాబుదే అనే నిజం ప్రజలకు తెలియాలన్నారు. బుడమేరు వరదలపై చర్చను డైవర్ట్ చేసి లడ్డు వివాదం వైపు మళ్లించారన్నారు. తిరుమలకు వెళ్ళడానికి పర్మిషన్ అవసరమా అంటూ ప్రశ్నించారు. డిక్లరేషన్‌పై టీటీడీ వారు మాట్లాడాలి కానీ.. ప్రభుత్వం ఎందుకు మాట్లాడుతుందన్నారు. అయోధ్య రామాలయం వారు కూడా ఇక్కడి విధానం

నచ్చి ఇక్కడి నుంచి తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు. కల్తీ లేకుండా ప్రసాదాలు, భోజనాలు అందించిన చరిత్ర టీటీడీదని.. ఇప్పుడు ఆ నమ్మకాన్ని చంద్రబాబు పోగొట్టే ప్రయత్నం చేశాడన్నారు. షోకాజ్ నోటీస్‌లో జంతువుల కొవ్వుకు సంబంధించిన అంశం లేదన్నారు. నేషనల్ ల్యాబ్‌లు ఎవరూ కూడా ముందుకు రావడం లేదన్నారు. జంతువుల కొవ్వు ఉన్నట్లు ఏ రిపోర్టులోనూ చూపించడం లేదన్నారు. నాణ్యతా లోపం ఉన్న ఏ ఒక్క నెయ్యి ట్యాంకర్ కూడా మేము



లోనికి రానివ్వలేదని ఆయన వెల్లడించారు. స్వయంగా చంద్రబాబు కొడుకు లోకేష్ కుమార్ ట్యాంకర్ లోనికి వెళ్లలేదు అంటున్నారని చెప్పారు. కానీ చంద్రబాబు మాత్రం పదే పదే ట్యాంకర్ లోనికి వెళ్లిందని అనడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. వారి ప్రభుత్వంలో మాదిరిగానే మా ప్రభుత్వంలో కూడా కొన్ని ట్యాంకర్లు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రే జంతువుల కొవ్వు ఉందని ప్రస్తావించినా కూడా నోటీస్‌లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఘోరమైన అబద్ధం ఆడారని ఆయన విమర్శించారు. యానిమల్ ఫ్యాట్ అని చెప్పినా రిపోర్ట్‌లో ఎందుకు లేదని ప్రజలందరు అడగాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తే బీజేపీ స్పందించడం లేదన్నారు. బీజేపీ చంద్రబాబును ప్రశ్నించాల్సింది పోయి.. మాపై మాట్లాడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పట్టుదలకు పోకుండా టీటీడీకి వెళ్లకుండా ఆగిపోయారన్నారు. జగన్ వెళ్తే అక్కడ అనవసర సీన్ క్రియేట్ చేయాలని చూస్తున్నారన్నారు. దాని వల్ల అక్కడ ఉన్న భక్తులకు ఇబ్బంది జరుగకుండా జగన్ వెళ్ళక పోవడం అభినందించాల్సిన విషయమన్నారు. నాలుగు గోడల మధ్య అంటే వ్యక్తిగతం అని అర్థమన్నారు. అది కూడా అర్థం చేసుకోకుండా దానిపై కూడా టీడీపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. డిక్లరేషన్ అనేది మొదటి సారి వెళ్ళినప్పుడు చేస్తారన్నారు. ఇన్ని సార్లు వెళ్ళిన తరువాత డిక్లరేషన్ ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. కలాం వెళ్ళినప్పుడు డిక్లరేషన్ చేసి ఉంటాడని.. కానీ సోనియా గాంధీ వెళ్ళినప్పుడు కూడా డిక్లరేషన్ చేయలేదన్నారు. డిక్లరేషన్‌పై కావాలనే రాజకీయం చేసి ప్రజల్ని డైవర్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కేవలం జగన్ మోహన్ రెడ్డిని దెబ్బ తీసేందుకు భక్తుల మనోభావాలపై చంద్రబాబు వ్యాఖ్యలు చేశారన్నారు. సిట్ పేరుతో చంద్రబాబు ఎవరిని ఆఫీసర్లుగా పెట్టారో అందరికీ తెలుసన్నారు. సుప్రీం కోర్టు సిట్ విచారణకు ఆదేశిస్తే తన తప్పు బయట పడుతుందని ముందే చేయిస్తున్నాడని సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

**హైదరాబాద్:** చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్



వివరిస్తున్నారు. తనకు ఫీవర్ ఉన్న విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పేరుతో నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా తమ ఇళ్లను కట్టడాలను కూల్చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మరోవైపు నుంచి ఆపరేషన్ మూసీ పేరుతో అధికారులు మార్కింగ్ చేస్తున్న విషయాన్ని నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు నుంచి హైడ్రా, మరోవైపు ఆపరేషన్ మూసితో తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన తమలో ఉందని చెప్పుకున్నారు. రాత్రి పూట నిద్ర పట్టడం లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పుడు కట్టిన ఇళ్లకు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని.. విద్యుత్ బిల్లులు కూడా అధికారులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. టాక్స్ కూడా కడుతున్నామని అన్నింటినీ తీసుకున్న తర్వాత అక్రమ కట్టడాలు ఎలా అవుతాయ న్నారు. బ్యాంకులు లోన్ కూడా ఇచ్చాయని వివరించారు. అధికారికంగా ఇన్న ఉన్నవాటిని అక్రమ కట్టడాలు అని ఎలా అంటారని ప్రశ్నిస్తున్నారు. ఇవే సమస్యలను వారు బిఆర్ఎస్ నేతల ముందు విన్నవిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వంలో ఉండగా వారికి ప్రజలు గుర్తుకు రాలేదు. ప్రతిపక్షంలోకి వచ్చాక గుర్తుకు వచ్చారు. ఇప్పుడయినా ప్రజల కోసం పనిచేసే పార్టీగా బిఆర్ఎస్ గుర్తింపు తెచ్చుకుంటే మంచిదే.

# గనుల దోపిడీ గద్దలపై విచారించండి

**విజయవాడ:** వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి లాంటి తీగలే కాదు, పెద్ద డొంకలు కూడా కదలాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా.. విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకట్ రెడ్డి అయితే.. తెరవెనుక ఉండి, సర్వం తానై, రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారని ఆరోపించారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారని, టెండర్లు, ఒప్పందాలు, నిబంధనలన్నీ బేఖాతరు చేసి.. అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్‌జీటీ నిబంధనలను తుంగలో తొక్కారని షర్మిల విమర్శించారు.

రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులు సొంత ఖజానాకు తరలించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు.. పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నామన్నారు. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ జరగాలన్నారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా



**హైదరాబాద్:** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను

ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెస్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS



# భగత్ సింగ్, గుఱ్ఱం జాషువ చిరస్మరణీయులు.

## స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, సెప్టెంబర్ 28:**

దేశ భక్తిని నరనరానా రంగరించుకొని నూనూగు మీసాల ప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన యుగ పురుషుడు భగత్ సింగ్ త్యాగనిరతి, వడగాల్పులు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వమన్న కవి సామ్రాట్ గుఱ్ఱం జాషువ సాహిత్య రమణీయత చరిత్ర పుటల్లో చిరస్మరనీయమని స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్ అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు భగత్ సింగ్ 117వ జయంతి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువ 127వ జయంతి లను శనివారం సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొదటగా కె సాల్మన్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్యతో కలసి భగత్ సింగ్, జాషువా చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ, దేశాన్ని భానిస సంకెళ్ళ నుండి విముక్తి చేసేందుకు ఉప్పెనలాగా ఎగసిపడి, భారతీయుల గుండెళ్ళో స్వతంత్ర సమరభేరి కాంక్షను చిగురించేలా చేసి దేశభక్తి, జాతీయత లకు చిహ్నంగా నిలిచిన భగత్ సింగ్ శౌర్యం శ్లాఘ నీయమన్నారు. ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొంది, కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకొని, సామాజిక రుగ్మతలపై మానవతా దృక్పధంతో స్పందిస్తూ, పుట్టుక కాదు జ్ఞానము మూలమని విశ్వసించి, విశ్వమానవా సమానత్వం కోసం గర్జించిన మహాకవి జాషువ అని కొనియాడారు. దేశభక్తికి, సామాజిక చైతన్యానికి మహనీయులు చేసిన కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకొవాలని, వెలకట్ట లేని వీరుల త్యాగాల స్ఫూర్తితో దేశసేవకు, సమాజహితం కోసం పాటుపడాలని సాల్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం కోసం ఎంపీకి వినతి.



**వేగుచుక్క న్యూస్: నవిపేట**

మండలం, నందిగాం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామ పెద్దలు, జన చైతన్య వేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో ఎంపీ అరవింద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్,గ్రామ పెద్దలు బాసర్ భూంరావు, అంతయ్యోల్ల ప్రభాకర్ రావు, మిణుగురు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

## - 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్.





**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 28**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద రోడ్డు నిర్మాణంతో పాటు ఆయా చోట్ల రహదారుల నిర్మాణ పనులు మందకొడిగా సాగుతున్నాయని అన్నారు. ఈ పెండింగ్ పనుల విషయమై చర్చించేందుకు అక్టోబర్ రెండవ వారంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలన్నారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చేలా అధికారులు చొరవ చూపాలని హితవు పలికారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి కేంద్రం ద్వారా మంజూరైన నిధుల గురించి ఎం.పీ ప్రశ్నించగా, పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 40 పాఠశాలలకు కేంద్రం ద్వారా రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నామని డీఈఓ దుర్గాప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అమృత్ పథకం కింద జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు రూ. 335 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతికుమార్ ఎం.పీ దృష్టికి తెచ్చారు.

కాగా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎం.పీ స్పందిస్తూ, ప్రొటోకాల్ ఉల్లంఘన జరుగకుండా అధికారులు సంబంధిత ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు తప్పనిసరి ముందస్తుగానే తగిన సమాచారం అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

**ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కు సన్మానం**

కాగా, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ హన్మంత్ రావు పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని దిశా సమావేశం ముగిసిన అనంతరం ఎం.పీ అర్వింద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుమారు 38 సంవత్సరాల పాటు హన్మంత్ రావు అందించిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తించిన సందర్భంగా ఎదురైన అనుభవాలను హన్మంత్ రావు ఈ వేదికగా పంచుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస.



**వేగుచుక్క న్యూస్,ముప్కాల్, సెప్టెంబర్ 28 :**

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం రాత్రి బస చేశారు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ కె.సురేందర్ ను

అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ ఉన్నారు.

# కార్పొరేట్ వ్యవసాయనికి వ్యతిరేకంగా పోరాడాలి.

**సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల పిలుపు.**

**భగత్ సింగ్ కు ఘన నివాళి.**




**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 28 :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ వ్యవసాయ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వి. ప్రభాకర్, కంజర భూమయ్య పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా భగత్ సింగ్ జయంతిని శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా బాధ్యులు ప్రభాకర్, జిల్లా నాయకులు కంజర భూమయ్య మాట్లాడుతూ, 200 సంవత్సరాలు బ్రిటిష్ దొరలు దేశాన్ని దోచుక తిన్నారని, పీల్చి పిప్పి చేశారని అన్నారు. సామ్రాజ్యవాద తెల్లదొరలను దేశం నుండి ఏడు సముద్రాలను దాటించడానికి ఆనాడు ఉద్యమం ఎగిసిపడిందని, జాతీయ ఉద్యమంలో భగత్ సింగ్ వీరోచితంగా పోరాడి బ్రిటిష్ పాలకుల కళ్ళల్లో నలుసుగా మారాడని అన్నారు. దానితో భగత్ సింగ్ కు ఉరిశిక్ష విధించిందని, దేశం కోసం నవ్వుతూ ప్రాణాలర్పించారని అన్నారు. నాడు సామ్రాజ్యవాద ఉద్యమాన్నీ వ్యతిరేకించిన ఆర్ఎస్ఎస్ ఈరోజు మేమే గొప్ప దేశభక్తులుగా చలామణి కావడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ఒప్పచెప్పడానికి తీవ్ర కృషి చేస్తుందని అన్నారు. ఆ నేపథ్యంలోనే వ్యవసాయ రంగానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను విద్యుత్ ప్రైవేట్ బిల్లును తీసుకొచ్చిందని, వీటిని రద్దుచేసి ఎంఎస్పి గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని ఢిల్లీ కేంద్రంగా సుదీర్ఘ కాలంగా ఉద్యమం సాగిందని, వందలాది మంది రైతులు అమరత్వం పొందారని వారిని స్మరించుకుంటూ ఉద్యమాన్ని తీవ్రతరంచేయాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే నిజమైన దేశభక్తి అని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి. వెంకటేష్, సారా సురేష్, రాజేశ్వర్, దుద్దు గంగాధర్, గుమ్ముల గంగాధర్, పుట్టి నాగన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ సంఘాల నిరసన.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 28:**

రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో. ప్రశాంత్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ, జీవో నంబర్ 25 ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసిన తర్వాతనే నూతన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతుల అప్పీళ్లను సానుకూలంగా పరిష్కరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయులు ఉండాలని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, తరగతికి ఒక టీచర్ ఉండాలని, ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం లకు వేరువేరుగా పూర్తి స్థాయి ఉపాధ్యాయులు ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిజామాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు డి. సత్యానంద్, సల్ల సత్యనారాయణ, పి. శాంతన్, వై. విజయ్ కుమార్, కె. ఒమాజీ, సుధాం, ఆర్. పెంటన్న, జి.గంగాధర్, కే సి లింగం, ఎస్.జి.టి.యు. జిల్లా నాయకులు ఎమ్. వెంకటరమణ, ఏ. గంగప్రసాద్, యూఎస్పిసి సంఘాల ప్రతినిధులు, విజయ్ కుమార్, దాస్, కిషన్, చంద్రశేఖర్, ఇబ్రహీం, గంగాధర్, శ్రీనివాస్, లింగన్న, జనార్దన్, ఆనంద్, బాలకిషన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలను కాపాడండి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 28:**

రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడండి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తం దానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడగలిగిన వారమవుతామనీ తెలిపారు. డి.ఆర్. డి. ఎ. ఆధ్వర్యంలో 35 మంది నుండి రక్తాన్ని సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ





అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ సందడి చేసిన భారతీయ సినీ తారలు ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా- చిరంజీవి

ఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా - ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ - సమంత

గోల్డెన్ లెగసీ అవార్డు - బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) - జైలర్‌కు దక్కాయి.
















## తొలిరోజే దేవర కలెక్షన్లు హిట్టు

ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి తారక రామారావు హీరోగా వచ్చిన చిత్రం దేవర. సోలో హీరోగా ఎన్టీఆర్ నుంచి ఆరేళ్ల తర్వాత వచ్చిన సినిమా.. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన నాలుగో సినిమా.. ఎన్టీఆర్- కొరటాల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమైన సినిమా.. ఓవర్సీస్‌లో ప్రీసేల్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, భారీ అంచనాలు మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దేవర' మొదటిరోజే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. దీంతో ప్రభాస్ ఆదిపురుష్ పేరిటా ఉన్న (రూ.140 కోట్ల) రికార్డును బద్దలు కొట్టింది. ఇకపోతే ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది హైయెస్ట్ కలెక్షన్లు అని చెప్పుకోవచ్చు. ఇక రానున్న రెండు రోజులు వీకేండ్‌తో పాటు దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక డే1 అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాలలో చూసుకుంటే దేవర ఐదో స్థానంలో ఉంది. రూ. 223 కోట్లతో ఆర్ఆర్ఆర్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి (రూ.217 కోట్లు) మూడో స్థానంలో కల్కి (రూ.180 కోట్లు) నాలుగో స్థానంలో సలార్ (రూ.178 కోట్లు) ఉన్నాయి.





## అమరన్...మేజర్ ముకుంద వరదరాజన్ జీవితం



శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్' . ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వారికి ధన్యవాదాలు చెప్పారు. అనంతరం తన రోల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను ఇప్పటివరకూ బయోపిక్‌లో నటించలేదు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. పాత్రను అర్థం చేసుకొని.. దానికి అనుగుణంగా వర్క్ చేశా. భావోద్వేగాలకు పూర్తి న్యాయం చేయాలనుకునేదాన్ని. 'అమరన్' ఆఫర్ వచ్చిన తర్వాత ఈ రోల్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనుకున్నా. ముకుంద్ సతీమణి ఇందు రెబెకాను కలిశా. ఆమెతో ఎన్నో విషయాల గురించి మాట్లాడా. పాత్రకు సంబంధించిన ఎమోషన్స్ గురించి అవగాహన పొందా అని సాయిపల్లవి తెలిపారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించేందుకు తొలుత చాలా కష్టమనిపించిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శివ కార్తికేయన్. కశ్మీర్ వెళ్లి సైనికుల బాధ్యతల గురించి తెలుసుకున్నానని, వారి కష్టం ముందు తాను పడిన శ్రమ తక్కువ అనిపించిందన్నారు. 'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కించాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.

## దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా



ఎన్టీఆర్- జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది.

## మహేశ్‌బాబుతో సినిమా..మౌనంగా రాజమౌళి



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ తో పాటు టెస్ట్ షూట్ సైతం జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. దాదాపు నాలుగు నుంచి అయిదు నెలల పాటు ఈ ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీ గురించి వచ్చిన వార్తలు అన్నీ ఎవరికి వారు ఊహించుకున్నవే. ఒక్కటి కూడా అధికారికంగా మేకర్స్ నుంచి రాలేదు. మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా విషయమై నోరు విప్పడం లేదు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS



# అధ్యాపకులు "సమాజభివృద్ధి"కి పాటు పడాలి.





**టియు రిజిస్ట్రార్ ప్రో. యాదగిరి.**

**విశ్వ విద్యాలయాల పరిశోధనలు అందరికీ ఉపయోగ పడాలి.**

**ప్రో. కమలాకర్ రెడ్డి.**

**ఉత్తమ అధ్యాపకులు డా. సుధాకర్ గౌడ్ కు ఘన సన్మానం.**

**వేగుచుక్క న్యూస్, బిక్నూర్, సెప్టెంబర్ 28:**

అధ్యాపకులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు "సమాజభివృద్ధి"కి పాటు పడాలని టియు రిజిస్ట్రార్ ప్రో. యాదగిరి అన్నారు.తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ కు రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ అధ్యాపక అవార్డు పొందిన సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ, రెగ్యులర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు అసోసియేషన్, పార్ట్ టైం అధ్యాపకుల తరపున శనివారం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ప్రో.యాదగిరి, రిటైర్డ్ ప్రో.కమలాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి మాట్లాడుతూ, డా.సుధాకర్ గౌడ్ కు ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం యూనివర్సిటీకి గర్వకారణం అన్నారు. ఇది అందరూ అధ్యాపకులకు ఆదర్శం కావాలని అన్నారు. కేవలం అకడమిక్ టీచింగ్ వల్లనే సుధాకర్ గౌడ్ కు అవార్డు రాలేదని, చాలా అంశాలు పరిగణనలోకి తీసుకొనే ప్రభుత్వం అవార్డు ప్రకటించిందని అన్నారు. ముఖ్యంగా టీచింగ్ తో పాటు యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అభి వృద్ధి, సమాజ అభివృద్ధి లో భాగస్వామ్యం కారణం అని అన్నారు. ప్రతీ అధ్యాపకుడు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని అన్నారు, నూతన పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచుకోవాలనారు. విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని, వారిని సర్వతోముఖాభివృద్ధి వైపుగా మలచాలని అన్నారు. విశ్వ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు.డా.కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ, భూగోళ శాస్త్ర అధ్యాపకుడికి ఈ అవార్డు రావటం అదీ తన స్టూడెంట్ కు రావడం గర్వకారణం అన్నారు. భూగోళ శాస్త్రము విభాగం లో మొదటి సారి అవార్డు రావటం ఆనందదా యకం అన్నారు. ఉపాధ్యాయుడికి విద్యార్థికి కృష్ణార్జున అనుబంధం ఉండాలని అన్నారు. యూనివర్సిటీ పరిశో ధనలు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ అవార్డు రావటం తనకు బాధ్యత పెంచిందని అన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి తో పాటు, సౌత్ క్యాంపస్ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. సమిష్టి కృషి, అందరి సహకారం వల్లనే తనకు అవార్డు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. మరింత బాధ్యతతో పని చేస్తానని ఉద్ఘాటించారు. డా.మోహన్ బాబు మాట్లాడుతూ, ఈ అవార్డు సౌత్ క్యాంపస్ ఆధ్యాపకుడికి రావటం తమకు గర్వకారణం అన్నారు. తాము కూడా భవిష్యత్ లో ఆ స్థాయికి వెళ్ళటానికి కృషి చేస్తామని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరి మాట్లాడుతూ, డా.సుధాకర్ అందరినీ కలుపుకు పోతూ క్యాంపస్ అభివృద్ధికి కృషి చేశారని అందుకే అవార్డు వచ్చిందని అన్నారు. కార్యక్రమానికి డా. నారాయణ అధ్యక్షత వహించారు.

హాస్టల్ వార్డెన్లు డా.యాలాద్రీ, డా.సునీత, ఎపిఆర్ఓ డా.సరిత పిట్ల, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.హరిత, డా.అంజయ్య, డా.వీరభద్రమ్, డా.రమాదేవి, డా.నర్సయ్య, డా.నిరంజన్, శ్రీకాంత్, డా.గంగాకిషన్ , డా.నాగేశ్వర్ రావు, డా. దత్తహరి,డా.కిరణ్ రాథోడ్, డా.సురేష్, డా.శరత్, డా.రాజేశ్వర్, దిలీప్, డా.శ్రీమాత, డా.ఇంద్రకరణ్, డా.కనకయ్య, డా.పోతన్న, డా.ప్రసన్న, డా.గంగాధర్, డా.శ్రీకాంత్, సునీల్, శ్రీనివాస్, డాక్టరేట్ అసోసియేషన్ ప్రతినిధులు డా.రాహుల్ వంగా, డా.సంతోష్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌పై పాక్ ప్రేలాపనలు

కాశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉగ్రవాదులు విజృంభిస్తూ..భారత్‌ను అల్లకల్లోలం చేయాలన్న లక్ష్యంతో బరితెగించి కాల్పులకు తెగబడుతున్నారు. పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తున్నా..అక్కడి ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. భారత్‌నుంచి విడివడ్డ మనతాను ముక్క పాక్ కుయుక్తులు ఆగడం లేదు. ఉగ్రవాదుల కంపెనీని పెట్టి మనమీదకు ఎగదోస్తూనే ఉంది. ఇది చాలదన్నట్లుగా ఐక్యరాజ్య సమితి వేదికగా పాక్ ప్రధాని షెహబాజ్ కాశ్మీర్‌పై ప్రేలాపనలు దారుణంగా ఉన్నాయి. ఇలాంటి వారిని మన ప్రజాస్వామ్య వాదులు అంటే ఇండియా కూటమి పార్టీల సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ద రిస్తామని వీరంతా కంకణం కట్టుకున్నారు.వీరికి మద్దతుగా పాక్ ప్రధాని ప్రేలుతున్నారు.దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. ప్రజలంతా జనజీవన స్రవంతిలో కిశారు. ఇప్పుడు అక్కడున్న సమస్యల్లా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం తప్ప మరోటి కాదు. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతు న్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం సాహసోపేత చర్యలకు పూనుకుంది. దీనిని సమర్థించాల్సిన రాకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయం కోసం కాశ్మీర్‌ను మళ్లీ భారత్ నుంచి వేరు చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. అదే 370 ఆర్టికల్ పునరుద్దరణ. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రధాని కూడా వీరు కోరుకున్నట్లుగానే ఐక్యరాజ్యసమితిలో మాట్లాడారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్‌లో లక్షలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ క్రమంలో కాశ్మీర్ సమస్యలను సవాల్‌గా తీసుకుని, కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహా లో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సైనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించడానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్ర మూకలను కత్తికో కండగా చీల్చి చెండాడాలి. భారత్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో, ప్రధానంగా పాక్‌లోనే కల్పించాలి. ఉగ్రమూక లను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి. మరోమారు కాశ్మీర్‌లో అడుగు పెట్టలేమన్న రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకాలను అరికట్టే క్రమంలో సైన్యం చేస్తున్న కృషి అభినందనీయం. వారు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. క్రమంగా పరిస్థితి గాడిలో పడేలా చేస్తున్నారు. ఇంతకాలం ఇస్లామిక్ తీవ్రవాద ముసుగులో ఉగగ్రవాదులు హిందూ పండిట్లు లక్ష్యంగా కాల్చివేతలకు తెగబడుతూ వచ్చారు. అందుకే కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను సీరియస్‌గా తీసుకోవాలి. అలాగే అక్కడి పండంట్లతో పాటు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ప్రేరేపిత్ ఉగ్రవాదులు మరింతగా పెట్రేగి పోతున్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులకు మద్దతు ఆపడం లేదు. శ్రీలంకలో తమిళ తీవ్ర వాదులను ఏరేసినట్లుగా

అక్కడా ఏరి పారేయాలి. కాశ్మీర్ విషయంలో పాక్‌ను ఏకాకిని చేయడంతో పాటు అవసరమైతే ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై దాడులకు దిగాలి. ప్రధానంగా చొరబాట్లను అరికట్టడం, ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలకు దూరంగా ఉండడం పాక్ చేయలేక పోతోంది. అందుకే ప్రపంచంలో దాని పరువు పోయింది. ద్వైపాక్షిక చర్చలు పట్టాలపైకి ఎక్కి, సామరస్య పూర్వక సంబంధాలు ఏర్పడాలన్న భావనను పాక్ అలవర్చుకోవడం లేదు. అంతేగాకుండా తమ ఉగ్రవాద కార్యకలాపాలను కప్పి పుచ్చుకోవడానికి ఐక్యరాజ్య సమితి వేదికగా అప్పుడప్పుడూ మాటలు పేలుతోంది. ఇరు దేశాల ప్రజల శాంతి కోరుకుంటున్నా అక్కడి పాలకులు, ఉగగ్రవాదులకు ఇస్తున్న ఊతం కారణంగా ఏళ్లుగా నరమేథం సాగుతోంది. పాకిస్తాన్‌లో రాజకీయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా శాసించే సైన్యం, అక్కడి మత ఛాందసవాద శక్తులు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నంత కాలం కాశ్మీర్‌లో శాంతి నెలకొనదని గుర్తించాలి. గత అనుభవాల దృష్ట్యా సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ ఎప్పుడూ ప్రయత్ని స్తూనే ఉంటుంది. భారత్‌తో సత్సంబంధాలు నెలకొనడం పాకిస్తాన్ సైన్యానికి కానీ, అక్కడి మత ఛాందస శక్తులకు కానీ ఎంత మాత్రమూ ఇష్టముండదు. సైన్యం, మతఛాందసవాద గ్రూపుల అభిమతానికి విరుద్ధంగా అక్కడి పాలకులు స్వతంత్రంగా వ్యవహరిస్తారా..అన్నది ప్రశ్నార్థకమే. కాశ్మీర్‌పై వేర్పాటువాద గ్రూపులకు సాయాన్ని నిలిపివేయడంలో పాక్ పాలకులు తీరు మారడం లేదు. అందువల్ల మనమే వ్యూహం మార్చాలి. కాశ్మీర్ ప్రజల్లో భరోసా కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ఏమీ సాధించలేమని గుర్తించాలి. కాశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు జిహాదిస్టు గ్రూపులు పాకిస్తాన్ భూ భాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ను ఉపయోగించు కోకుండా భారత్ దాడులకు తెగించాలి. సరిహద్దుకిరువైపులా వున్న విచ్ఛిన్నకర గ్రూపు లను నిర్మూలించడంలో భారత్ ముందడుగు వేయాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థ పై ఇక యుద్ధం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ, ఒమర్ కుటుంబాలకు తోడు ఇండియా కూటమి సభ్యులు తూట్లు పొడుస్తున్నారు. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యానంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ తీవ్రవాదం వేల్లూనుకుంది. ఉగ్రమూకలు తిష్టవేసి హిందువు లను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోత కోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన సంగతిని మరచిపోలేం. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు అక్కడ రాజ్యం ఏలాయి.

# స్టూడెంట్లే టాయిలెట్ గోడలుగా నిలబడే దుస్థితి.

## - ప్రభుత్వ నిర్లక్ష్యం పై బాలల హక్కుల సంక్షేమ సంఘం ఆగ్రహం.



**వేగుచుక్క న్యూస్, సెప్టెంబర్ 28:**

బాలికలు 232 మంది ఉన్నా ఒక్క టాయిలెట్ కూడా లేని దౌర్భాగ్యం మెదక్ జిల్లా, హవేలి ఘనపూర్ హైస్కూల్ లో నెలకొంది. దీనితో విద్యార్థినిలు టాయిలెట్ గోడలుగా నిలబడే దుస్థితి దాపురించిందని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. ఇది రాష్ట్ర విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం పై ఆవేదన వ్యక్తం చేశారు. 78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో కూడా నేటికీ పాలకులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కనబరుస్తున్న అశ్రద్ధ, నిర్లక్ష్యం క్షమించారనిది అని అన్నారు. మెదక్ జిల్లా, హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో టాయిలెట్స్ లేక విద్యార్థినులు చుట్టూ నిలబడితే మధ్యలో ఒకరి తర్వాత ఒకరు పనినకానివ్వా ల్సిన(టాయిలెట్ కి వెళ్ళాల్సిన) పరిస్థితి నెలకొందని అన్నారు. దీనిపై అనేక ప్రచార మాధ్యమాల్లో వచ్చిన దృశ్యాలు చూస్తుంటే గుండెలు తరుక్క పోతున్నాయని వారన్నారు. ప్రభుత్వ స్కూళ్ళలో ఆడపిల్లలకు టాయిలెట్స్ లేని పరిస్థితి, ఉన్నా అవి వాడుకోలేని పరిస్థితి, రన్నింగ్ వాటర్ లేక పోవడం, వాటిని శుభ్రం చేసే వ్యవస్థ ఇంకా పూర్తి స్థాయిలో లేకపోవడం రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు ఉన్నాయని అన్నారు. విద్యా శాఖ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ చూసీ చూడనట్లు గా ఉంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖకు పూర్తి స్థాయి విద్యా మంత్రిని నియమించాలని, పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.



కార్పొరేటు స్కూళ్ల స్థాయికి ప్రభుత్వ బడులను తీసుకొస్తమని ప్రకటించే ప్రకటనలు, మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ కడుతామనే ప్రకటనలు కాలయాపనకు చేస్తున్న ప్రకటనలు గానే పరిగణించాల్సి వస్తున్నదని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ మాట దేవుడెరుగు గానీ ఇప్పటికైతే ఉన్న స్కూల్స్ లో కనీసం టాయిలెట్స్ వాడుకలోకి వచ్చేలా వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు.

# ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యా బోధన ఉండాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 28**

: ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున బిక్నూర్ కే.జి.బి.వి. పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియ ను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, స్టోర్ రూం లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సరుకులను పరిశీలించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, మంచిగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్ళి ఉన్నత స్థానాలను సంపాదించాలని అన్నారు. డిజిటల్ తరగతులను అభ్యసించాలని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ పొందేవిధంగా మంచి ర్యాంకులు సంపాదించాలని అన్నారు. హాజరు రిజిస్టర్ లో టీచర్లు, మిగతా స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, వంట్ సిబ్బంది ప్రతి రోజూ సంతకాలు చేయాలనీ, స్పెషల్ ఆఫీసర్ రిజిస్టర్ లను పరిశీలించాలని అన్నారు. క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచాలని



తెలిపారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ కోసం ఇప్పటి నుండే ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పరిషత్ సి.ఈ. ఒ. చందర్ నాయక్, పంచాయతీ రాజ్ ఈ ఈ దుర్గ ప్రసాద్, డిప్యూటీ ఈ ఈ స్వామి దాస్, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.